# అద్దంలాంటి మనసు

-సోమంచి ఉషారాణి

''అమ్మా! నేనలా వెళ్లొస్తాను'' అని బయలుదేరుతున్న శ్యామ్‌ని ''అబ్బాయ్! ఒక్క నిముషం ఇలా కూర్చో. నీ పద్ధతి నాకేం నచ్చుడంలేదురా. నీతో అమ్మాయిని కూడా తీసుకెళ్లు. అసలే ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్‌తో బాధ పడుతోంది'' అని శాంతమ్మ నచ్చచెప్పబోయింది.

''నావల్ల కాదమ్మా. అందరూ నాకేసి జాలిగా చూడడం నేను సహించలేను. డబ్బుకోసం నాకిష్టంలేని పెళ్లి చేశావుగా? నువ్వే తీసుకెళ్ళు'' అని విసురుగా వెళ్లిపోయాడు శ్యామ్.

శాంతమ్మ నిట్టూర్చింది. నిజమే. డబ్బుకోసం వాడి గొంతు కోయలేదు కదా. అయినా లోకంలో ఎంతమంది అనాకారులు లేరూ? వాళ్ళకి పెళ్ళిళ్ళు కావడంలేదా? అందరూ ఇలాగే వుంటున్నారా? హూ! తన కూతురు సుఖం గురించి ఆలోచించి కొడుక్కి అన్యాయం చేయలేదుకదా!

కోరినంత కట్నమిచ్చి పెళ్లి చేసినా యాభైవేలు తీసుకువస్తేనే రమ్మని కూతుర్ని పుట్టింటికి పంపేసాడు అల్లుడు. మొగుడ్ని వదిలి ఉండలేని కూతురు తల్లి కష్టసుఖాలు తెల్సికూడా డబ్బిమ్మని దెబ్బలాడేది. భర్త పోయాక వచ్చిన డబ్బుతో పిల్లల్ని చదివించి కూతురి పెళ్లి చేసింది. కొడుకు కొత్తగా ఉద్యోగంలో చేరాడు. అతని సంపాదన సంసారానికే సరిపోతుంది.

అంత డబ్బు తను ఎక్కడనుండి తేగలదు? తమలో వేలల్లో కట్నం ఇవ్వడమే గొప్ప విషయం. అటువంటిది తన కొడుకు బ్యాంకు ఉద్యోగస్థుడనీ, పిల్ల నలుపు, పళ్లెత్తు, మెల్లకన్ను, అనాకారి కనుక లక్ష కట్నం ఇస్తానన్నాడు పిల్ల తండ్రి. తను వెంటనే ఒప్పుకుంది. కొడుకు కాదన్నా 'అందం కొరుక్కు తింటామా? మనసు మంచిది కావాలిగానీ' అని కొట్టిపడేసింది. డబ్బు అన్ని అవకాశాల్ని కప్పెడుతుందేమో?

శ్యామ్ చక్కనివాడూ, బుద్ధిమంతుడేకాక తెలివైనవాడు. కష్టపడి చదువుకుని బ్యాంకులో ఉద్యోగం సంపాదించాడు. కొన్నాళ్ళు ఆగితే అతనికి తగిన చక్కని సంబంధమే వచ్చేదేమో!

వాణి డబ్బున్న వాళ్ళపిల్ల అయినా బుద్ధిమంతురాలు. లక్ష రూపాయలు కట్నం ఇచ్చాన్న అహంకారం లేకుండా తన అనాకారితనానికి మనసులోనే బాధపడుతూ దీనంగా దిగులుగా కన్నీళ్ళు పెట్టుకుంటుంది.

కథల్లో, నవలల్లో, సినిమాల్లో, టీవీల్లో అందమైన అమ్మాయిలనే కథానాయికలుగా చూపిస్తారుగానీ తనలాంటి వారి గురించి ఎవరూ వ్రాయరు, చూపించరు. అవునులే, తమలాంటి వారిని వర్ణిస్తే ఎవరు చదువుతారు? ఎవరు చూస్తారు? విజ్ఞానం కోసం చదివే పుస్తకాల్లో, వినోదం కోసం చూసే సినిమాల్లో తమలాంటి వారికి చోటెక్కడిది?

''అత్తయ్యా! నాలాంటి వాళ్ళు బ్రతకకూడదుకదూ! బ్రతికినా పెళ్లి చేసుకోకూడదు. కానీ ఏం చేయను? అందరిలా మాకూ కోరికలుంటాయి. భర్తతో సినిమాలకూ, షికార్లకూ తిరగాలని వుంటుంది. సన్నవాళ్ళు, లావువాళ్ళు, పొడుగువాళ్ళు అందరూ తిరగ్గాలేనిది మేమెందుకు తిరగకూడదు? అందవికారంగా పుట్టడం మా నేరమా?'' అంది దీనంగా వాణి.

''నిజమేనమ్మా! కానీ మన చేతుల్లో ఏముంది? బాహ్య సౌందర్యంకన్నా ఆత్మ సౌందర్యం గొప్పదన్నారు. చూద్దాం. కొన్నాళ్లకి నీ మంచితనం, సహనం చూసి వాడూ మారతాడేమో? ఈలోగా నువ్వు తొందరపడి తప్పుడు నిర్ణయాలు తీసుకోకు. పద. మనిద్దరం అలా బజారుకి వెళ్లి సరుకులు తెచ్చుకుందాం'' అని బయలుదేరదీసింది కాంతమ్మ.

లోకంలో రకరకాల మనుష్యుల, వారి మనస్తత్వాల గురించి చెబుతూ తన అనుభవాలను వర్ణించసాగింది శాంతమ్మ. ఆమె మాటలు వింటుంటే వాణికి ఆత్మస్థైర్యం పెరగసాగింది.

నిజమే! లోకంలో తనకన్నా దురదృష్టవంతులు ఎంతమంది లేరూ? తనకింకా పెళ్ళన్నా అయింది. అందం, చదువు, ఉద్యోగం అన్నీ వుండి కూడా డబ్బు లేకో, మరే కారణంచేతో పెళ్లికాని ఆడపిల్లలు ఎంతమంది లేరు? పెళ్లయినా భర్త, అత్తల చేత మాటలు పడుతూ దెబ్బలు తింటూ జీవచ్ఛవాలుగా మిగిలిపోతున్నారు లేదా సజీవ సమాధులై పోతున్నారు.

ఒక కాలో, రెండు కాళ్ళు లేని మనిషి కూడా తన కర్రల మీద తాను నిలబడుతున్నాడు. చేతులులేని మనిషి కాళ్లతో రాస్తూ పని చేస్తూ బ్రతకడం తాను చదివింది.

కళ్ళులేనివాళ్ళు చెవులమీద ఆధారపడితే, మూగవాళ్ళు కళ్లతో మాట్లాడుతూ చెవులతో వింటారు. మూగా, చెవిటి వాళ్ళు కూడా కళ్లతో బ్రతుకుతున్నారు. కాళ్లపై నిలబడు



## సల్మాన్ ఐడియా

జి.ఎస్.ఎంటర్‌టైన్‌మెంట్ బానర్‌పైన సల్మాన్‌ఖాన్ తన తమ్ముడైన సోహానీఖాన్‌ని హీరోగా ఓ సినిమాలో ఇంట్రడ్యూస్ చేస్తున్నాడు.



దుకనుకున్నారు? హృతిక్‌కి పోటీగా అట. హృతిక్‌ని డామినేట్ చేసేవాళ్ళెవరూ ఇండస్ట్రీలో లేరని అందరూ అంటూంటే మండిపడి, నా తమ్ముడు అతనికంటే అందగాడని రొమ్మువిరిచి మరీ చెప్పి హీరోగా చేయిస్తున్నాడు. చూద్దాం! ఆయనగారి ఐడియా ఏపాటిదో?

## తండ్రి గురించి కొడుకు

ఇండస్ట్రీలో హాట్ టాపిక్ మహేష్‌బాబు. తెలుగు ఇండస్ట్రీలో ఇప్పటి వరకూ హీరోగానే కొనసాగుతోన్న సూపర్‌స్టార్ కృష్ణ తన వంతుగా మరో సూపర్ వారసుడ్ని అందించాడు తెలుగు ప్రేక్షకులకు. మహేష్‌బాబు రెండు సినిమాలు (రాజకుమారుడు, యువరాజు) హిట్టవ్వడం కృష్ణ సంతోషాన్ని రెట్టింపుచేసింది. తండ్రీ, కొడుకుల కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం మీద ప్రేక్షకులు యిప్పటి నుంచే ఆసక్తి పెంచుకుంటున్నారు. తండ్రి గురించి చెబుతూ మహేష్‌బాబు- ''నాన్న నటించిన సినిమాలంటే నాకు బోల్డిష్టం....'' అంటూ తండ్రి వైపు చూస్తోంటే, ఆ మాటలు వింటోన్న సూపర్‌స్టార్ కృష్ణ కళ్లు చెమర్చాయి. మనసు చెమర్చింది . అటువంటి కొడుకుంటే గ్రేట్ కదండీ మరీ!

- విరాజి




తున్నారు.

అశాశ్వతమైన అందం తప్ప తనకేం తక్కువ? చదువూ, తెలివితేటలు, ఆరోగ్యం, ఆలోచనలు అన్నీ వున్నాయి. తనకి చిన్నప్పటినుంచీ సాహిత్యమంటే మక్కువ.

ఎంతోమంది మహారచయితల రచనలు చదివింది. అప్పుడప్పుడు వ్యాసాలూ, కథలూ, విమర్శలూ వ్రాసింది. తన రచనా వ్యాసంగాన్ని కొనసాగించి ఒక మంచి రచయిత్రిగా పేరు తెచ్చుకోవాలి. ఆమెలోని ఆత్మవిశ్వాసంతో ఆమె ముఖం కళకళలాడింది. తన మనసులోని మాట అత్తగారికి చెప్పింది.

కాంతమ్మ ప్రోత్సాహంగా భుజం తడుతూ ''ఇంకేం? తప్పకుండా వ్రాయి. ఇంటి పనీ, వంటపనీ నేను చూసుకుంటాను. మన చుట్టూ ఎంతోమంది మనుష్యులూ, ఎన్నో సమస్యలూ వున్నాయి. నిజ జీవితంలోని సంఘటనలే కథలుగా వ్రాస్తే అవి పాఠకులను ఆకట్టుకుని మనసుకు హత్తుకుంటాయి. శ్యామ్ ఎప్పటికైనా మారతాడన్న నమ్మకం నాకుంది'' అంది ఉత్సాహంగా నవ్వుతూ.

వాణికి ఇప్పుడు భర్త తనను పట్టించుకోవడంలేదని చింతలేదు. తనేదో తక్కువన్న ఇన్ఫీరియారిటీ కాంప్లెక్సూ లేదు. తనకీ వ్యక్తిత్వముంది. ఒకరిపై ఆధారపడవలసిన అవసరంలేదు.

లైబ్రరీకి వెళ్లి పుస్తకాలు తెచ్చుకుని చదవడం, తన మనసులో మెదిలే భావాలను కాగితంపై పెట్టడం, త్వరలోనే ఒక రచయిత్రిగా గుర్తింపు వచ్చింది. ఆమె వ్రాసే నవలలూ అన్ని వార మాస పత్రికల్లో సీరియల్స్‌గా వస్తున్నాయి. అభిమానులూ పెరిగిపోయారు. వాళ్లకి సమాధానాలు వ్రాయడానికి తీరికలేక ఒకోసారి ఆ పని అత్తగారికి అప్పజెబుతోంది.

వాణి తన మొదటి సంపాదనతో తనకి జన్మనిచ్చిన తల్లి కన్నా మిన్న అయిన జీవితాన్నిచ్చిన అత్తగారికి ఒక మంచి చీర కొంది. తరువాత భర్తకి ఇంపోర్టెడ్ వాచ్ ప్రజెంట్ చేసింది. వాణి తన ఫోటో ఎక్కడా రాకుండా జాగ్రత్తపడింది. కొన్ని కళాసంస్థలు సన్మానం చేస్తామనీ, బిరుదులిస్తామనీ వచ్చినా తిరస్కరించింది. తనని అందరూ వేలెత్తి చూపడం ఇష్టంలేక ఒక అనామకురాలిగానే మిగిలిపోవాలనుకుంది.

శ్యామ్ కూడా భార్య తనని వేధించకుండా సాహిత్యలోకంలో మంచిపేరు తెచ్చుకున్నందుకు సంతోషించాడు. కానీ ఆమెను తన వెంట సినిమాలకీ, షికార్లకీ తీసుకెళ్ళేవాడు కాదు. అతను ఎప్పుడువచ్చినా ఇంట్లో తల్లీ, భార్య ప్రశ్నించక పోవడంతో శ్రావ్యతో ఎక్కువసేపు గడపడానికి అవకాశం వచ్చింది.

శ్రావ్య, శ్యామ్ ఒకప్పటి కాలేజీ ఫ్రెండ్స్. ఆమె సాధారణ కుటుంబం నుంచీ వచ్చింది. సినిమాలూ, షికార్లూ తనకిష్టమైన వస్తువులూ, తనకి తీరని కోరికలన్నీ తీర డానికి శ్యామ్‌ని నిచ్చెనగా వాడుకుంది. శ్యామ్ ఆమెని పెళ్లి చేసుకోవాలనుకున్నా డబ్బుకోసం తల్లి మరో పెళ్లి చేసింది.

• • •

''శ్యామ్! నా పెళ్లి. ఇదిగో వెడ్డింగ్ కార్డ్'' అని ఇచ్చింది శ్రావ్య.

''అదేమిటీ? ఎప్పటికైనా మనిద్దరం పెళ్లి...'' అతని మాట పూర్తి కాకుండానే ఫక్కున నవ్వింది శ్రావ్య.

''..అని నువ్వనుకుంటే నీ ఖర్మ. నేనెప్పుడూ అనలేదే! అందుకే నువ్వు పెళ్లి చేసుకున్నా నేనేమీ అనలేదు. అయినా రెండో పెళ్లివాడిని చేసుకునే ఖర్మ నాకేమిటి? ఏదో టైమ్‌పాస్ కోసం నీతో తిరిగాను. నా అందాన్ని చూసి ఓ పెద్ద ఆఫీసరు కట్నం తీసుకోకుండా పెళ్లి చేసుకుంటానన్నాడు. బైదిబై... ఆ మెల్లకంటిదానితో నీకు సరిపడకపోతే విడాకులిచ్చేసి శుభ్రంగా మళ్ళీ కట్నం తీసుకుని మరో పెళ్లి చేసుకో. పాపం నిన్ను చూస్తే జాలేస్తోంది. ఎన్నాళ్లిలా వుంటావు ఏ సుఖానికి నోచుకోకుండా? పెళ్లికి తప్పకుండా వస్తావుకదూ? రాలేకపోయినా ఏమీ అనుకోనులే. గుడ్‌బై'' అతిశయంగా అంటూ వెళ్లిపోయింది శ్రావ్య.

శ్యామ్ కోపంతో శుభలేఖను అక్కడే చింపేసాడు. పార్కులోనే చాలాసేపు అలాగే కూర్చుండిపోయాడు. పరిపరి విధాల ఆలోచించీ, మదనపడీ ఒక నిర్ణయానికి వచ్చినవాడిలా ఇంటికి తిరిగి వచ్చాడు.

''వాణీ!'' ఎప్పుడూ తనని పేరుపెట్టి పిలవడం కాదుకదా కనీసం పలకరించని భర్త పిలుపు వాణికి శ్రావ్యమైన వీణానాదంలా వినిపించింది.

''ఇన్నాళ్ళూ నిన్ను బాధపెట్టాను కదూ సారీ'' అన్నాడు.

''ఫర్వాలేదు. మీరు ఎప్పటికైనా మారతారనీ, నా వారవుతారనీ నాకు నమ్మకముంది. అత్తయ్య నాలో ఆత్మవిశ్వాసాన్ని పెంచారు. మనసు అద్దంలాంటిది. అందులో మనం ఏ బొమ్మ ప్రతిష్ఠిస్తే అదే కనబడుతుంది. అద్దంలో బొమ్మ మారవచ్చేమోగానీ పగలకూడదు. పగిలిన అద్దం పనికిరాదుకదా'' అంది నవ్వుతూ.

ఆమె అందంగా లేకపోయినా ఆమె నవ్వు నిష్కల్మషంగా అందంగా కనిపించింది శ్యామ్‌కి ఇన్నాళ్ళకు.

''నువ్వు రచయిత్రివని తెలుసుగానీ నాకు అర్థంకాని మాటలతో నన్ను బలి చేయకు'' అన్నాడు ప్రేమగా దగ్గరకు తీసుకుని.

వాణి కిలకిలా నవ్వుతుంటే ఇన్నాళ్లకి తన ఇంట్లో నవ్వుల పువ్వుల గుభాళింపులేమిటని మురిసిపోతూ అక్కడికి వచ్చింది శాంతమ్మ. వాళ్లిద్దరినీ అలా దగ్గరగా చూస్తూ 'కట్నం కోసం తన కొడుకు సుఖాన్ని, జీవితాన్నే కాక మరో ఆడపిల్ల జీవితాన్ని నాశనం చేశా'నని ఇన్నాళ్ళూ బాధపడిన శాంతమ్మ తృప్తిగా నిట్టూర్చింది.

''మీ ఇద్దరూ కలకాలం ఇలాగే సుఖంగా ఉండాలని దీవిస్తున్నాను. రేపు పౌర్ణమి. సత్యనారాయణ వ్రతం చేయండి. ఓ అమ్మాయినో, అబ్బాయినో కనండి చాలు'' అంది ఆశీర్వదిస్తూ.

★